ప్రజలను మోసగించిన కాంగ్రెస్ సర్కార్

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు పోతుల వెంకటేశ్వర్లు

పెంట్లవెల్లి, మార్చి 6: ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల తోపాటు 420 హామీలను నేర వేర్చకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసగిం చిందని మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతుల వెంక ట్రేశ్వర్లు అన్నారు. గురవారం మండలంలోని మల్లేశ్వరంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్య క్షుడిగా పాయాల స్వాములు, ఉపా ధ్యక్షుడు మద్దిలేటి, ప్రధాన కార్యదర్శిగా కురుమయ్యతో పాటు సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భం గా ఆయన ముఖ్యఅ తిథిగా పాల్గొని మాట్లాడారు.. ప్రభుత్వం మూడునెలల క్రితం సన్న వరి ధాన్యాని కొను గోలుచేసి నేటి వరకు కూడా రైతులకు ఇస్తానన్న రూ. 500బోనస్ డబ్బులు ఇవ్వ లేదని మండిపడ్డారు.అంతేకాక రైతు రుణమాఫి,రైతుభరోసా డబ్బులు ఇవ్వకుండా రైతులను రేవం తిరెడ్డి సర్కార్ మోసం చేస్తున్నదని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు నర్సింహ, చిరంజీవి, సాయిశంకర్, బాలపీరు, రామకృష్ణ పాల్గొన్నారు

ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో రమేశ్‌కుమార్

● డీఈవో రమేశ్ కుమార్

ఉప్పునుంతల, మార్చి6: ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసం అలవర్చుకొని జీవితంలో ముందుకు సాగాలని డీఈవో రమేశ్‌కుమార్ సూచిం చారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల, కస్తుర్బా పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ.. విద్యార్థులు మంచి పుస్తకాలు చదవడంతో భాషా నైపుణ్యాలను అభివృద్ధి చేసు కోవచ్చానారు. కస్తుర్బా పాఠశాలలో విద్యార్థులు నిర్వహిస్తున్న కరాటే శిక్షణను పరిశీలించారు. విద్యార్థులు ఏకగ్రతతో చదువుకుని రానున్న పదోతరగతి పరీ క్షల్లో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయులకు గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ప్రాథమిక పాఠశాలలో నిర్వ హించిన స్వయం పరిపాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాలల హెచ్ఎంలు శ్రీనివాస్‌రెడ్డి, బిచ్చానాయక్, సైదా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

సభ్యత్వాలను స్వీకరిస్తున్న టీయూటీఎఫ్ నాయకులు

కల్వకుర్తి రూరల్, మార్చి 6: ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శైలం, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి మొగులయ్య కోరారు. గురువారం పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలో టీయూటీఎఫ్ సభ్యత్వాల సేకరణ నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో టీయూటీఎఫ్ ఎల్లప్పుడు ముందుంటుదన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు. కార్య క్రమంలో సంఘం నాయకులు రామస్వామి, రవీందర్ పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్‌కు 25శాతం రాయితీ

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ నరేశ్‌బాబు

నాగర్‌క ర్నూల్‌టౌన్, మార్చి 6: అనాథ రైజ్ట్ లేఅవుట్లను క్రమ బ్ధీకరించే ఉద్దేశంతో 2020లో స్వీకరించిన ఎల్ఆర్ఎస్ దర ఖాస్తులను మార్చి 21, 2025 సంవత్సరంలో గా ఫీజు చెల్లిం చి వారికి 25శాతం రాయి తీ లభిస్తుందని మున్సిపల్ కమిషనర్ నరేశ్‌బాబు తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఎల్‌టీపీలతో కమిషనర్ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. ప్రభుత్వం జీవో నెంబర్ 28 ద్వారా ఎల్ఆర్ఎస్ కట్టుకు నేదుకు అవకాశం కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరా రు. టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వికాస్ తోపాటు కార్యాలయ సిబ్బంది, ఎల్ టీలు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

DOCUMENT MISSING
నేను అనగా, భాగ్యలక్ష్మీ D/o వెంకటేష్, 40 సం॥ H.No.3-65, కారుకొండ గ్రామం, నవాబ్‌పేట్ మండలం, మహబూబ్‌నగర్ జిల్లా మహబూబ్‌నగర్ నుండి కారుకొండ గ్రామంకి బస్సులో వెళుతుండగా సర్వే నెంబర్ 648 ప్లాట్ నెంబర్ 26 గల నా యొక్క ఒరిజనల్ డాక్యుమెంట్స్ పడిపోయినవి ఎవరికైనా దొరికినచో క్రింది నెంబర్‌కి సంప్రదించండి.
CELL NO: 9866606834

PLOT FOR SALE
★300 Sq.Yards Plot having High-tension Power Line with East Face at Marlu, MBNR, Rs. 18L. 9700678568.
NT-09423

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కావలెను
★ గద్వాల్ నగరంలోని కాసం ఫ్యాషన్స్‌లో పని చేయుటకు సారీస్ సూపర్‌వైజర్ మరియు సేల్స్ మెన్స్ కావలెను. అనుభవం కలవారికి ప్రాధాన్యత, ఆకర్షణీయమైన జీతం కలదు. సంప్ర: సెల్: 9701678319/7396629400
NTW-17520

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

సజావుగా ఇంటర్ పరీక్షలు

అచ్చం పేటౌన్, మార్చి 6: పట్టణంలో నిర్వహిస్తున్న ఐదు పరీక్షా కేంద్రాల్లో గురువారం ఇంటర్ ద్వితీయ పరీక్షలు సజా వూ కొనసాగాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వ హి ంచిన పరీ క్షు 104మందికిగాను 13మంది గైర్హాజరు కాగా 91మంది హాజరయ్యారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 104మందికిగాను 13మంది గైర్హాజరు కాగా 91మంది హాజరయ్యారు. ప్రగతి జూనియర్ కళాశాలలో 257మందికిగాను నలుగురు గైర్హాజరు కాగా 253మంది విద్యార్థులు హాజరయ్యారు. త్రివేణి జూనియర్ కళాశాలలో 121 మందికిగాను 11మంది గైర్హాజరు కాగా 110మంది హాజరయ్యారు. చైతన్య జూనియర్ కళాశాలలో 109మం దికిగాను ఎడుగురు గైర్హాజరు కాగా 102మంది విద్యార్థులు హాజర య్యారని మొత్తం 695మందికిగాను 48మంది విద్యార్థులు గైర్హాజరుకాగా 647మంది హాజరయ్యారని చీఫ్ సూపరిం టెం డెంట్ వెంకటయ్య తెలిపారు.

కల్వకుర్తిలో పరీక్ష రాసి వస్తున్న విద్యార్థులు

కల్వకుర్తిలో..

కల్వకుర్తి రూరల్, మార్చి 6: పట్టణంలో ఏడు ఇంటర్ పరీక్షా కేంద్రాల్లో గురువారం ఇంటర్ సెకండియర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమ య్యాయి. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్‌క ళాశాల, వైఆర్ఎం కళాశాల, న్యూ ఎరా కళాశాల, కృష్ణవేణి జూనియర్ కళాశాల, గిరిజన గురుకుల కళాశాల, ఎంజేపీ (కల్వకుర్తి)కళాశాల, ఎంజేపీ (ఊర్కొండ) కళాశాలలో విద్యార్థులు పరీక్షలు ప్రశాంతంగా పరీక్షలు రాశారు. రెండోరోజు పరీక్షకు 1396మంది విద్యార్థులకుగాను 1360 హాజరు కాగా 36మంది విద్యార్థులు గైర్హాజర య్యారు. విద్యార్థులకు ఉదయం 9గంటల నుంచి 12 గంటల వరకు సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్ష నిర్వ హిం చుట్లు ఎగ్జామ్ ఛీఫ్, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ రాంరెడ్డిరెడ్డి పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు గట్టి పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేశారు.

వెల్దండలో..

వెల్దండ, మార్చి 6: ఇంటర్ ద్వితీయ సంవత్సరం మొదటి రోజు పరీ క్షు ప్రశాంతగా కొనసాగాయి. మోడల్ కళాశాల పరీక్ష కేంద్రంలో 141మంది విద్యార్థులకు 139 మంది హాజరు కాగా ఇద్దరు గైర్హాజ రైనట్లు పరీక్ష సూపరిం డెంట్ శ్రీధర్ తెలిపారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 180మందికిగాను 180మంది హాజ రైనట్లు సూపరింటెండెంట్ గోపాల్‌రావు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాం ఛనీయ ఘటన చోటు చేసు కోకుండా పోలీసులు బందో బస్తు ఏర్పాటు చేశారు.

వాహనాదారులు నిబంధనలు పాటించాలి

వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్సై శంషొద్దీన్

చారకొండ, మార్చి 6: వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు నిబం ధనలు పాటించాలని, అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై శంషొద్దీన్ హెచ్చరించారు. గురువారం మండలంలో కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేసి వాహనదారులకు అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులకు తప్పకుండా ఆర్సీ, లైసెన్స్, ఇన్స్‌రెన్సు తదితర పత్రాలు ఉండాలని చెప్పారు. మద్యం తాగి వాహనాలు నడపడంతో అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. వాహనాలకు నెంబర్ ప్లేట్లు సరిగ్గా లేని పలు వాహనాదారులకు 20మందికి ఈఫీటీ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. తనిఖీలో పీసీలు ప్రశాంత్, శేఖర్, సరిత, జంగయ్య తదితరులు ఉన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

గువ్వలోనిపల్లిలో ఉపాధ్యాయులైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఉప్పునుంతల, మార్చి 6: మండలంలోని గువ్వలోనిపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హిం చారు.ఈ మేరకు.. విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించగా పాఠశాల హెచ్ఎంగా నిత్యశ్రీ వ్యవహరించారు. అనంతరం బహుమ తులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం చందునాయక్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, మార్చి 6: మండలంలలో ప్రభుత్వ పాఠశాలలో స్వయంపాలన దినోత్సవాలు కొనసాగుతున్నాయి. గురువారం మండలంలోని బోయ పేట ప్రాథమిక, గొరిట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి చక్కగా పాఠాలు చెప్పారు. అనంతరం చక్కగా పాఠాలు చెప్పిన విద్యార్థులకు బహుమ తులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎంలు జైపాల్ రెడ్డి, అశోక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గొరిటలో ఉపాధ్యాయులైన విద్యార్థులు

ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

గోప్లాపురంలో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఈశ్వర్

బీసీ కాలనీలో సమస్యలపై సర్వే చేస్తున్న నాయకులు

● సీపీఎం జిల్లా నాయకుడు ఈశ్వర్

పెంట్లవెల్లి, మార్చి6: పజలకు ఇచ్చిన ఆరు గ్యారెం టీను ప్రభుత్వం వెంటనే అమలుచే యాలని జిల్లా సీపీఎం నాయకులు ఈశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సీపీఎం ఆధ్వర్యంలో గోప్లాపురంలో ప్రజాసమస్యలపై కాల నీసులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివిధ వార్డుల్లో తాగునీటి సమస్యతో పాటు, డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందన్నారు. గ్రామ పంచాయతీ అధికారులు త్వరగా పరిష్కరించాలన్నారు. కార్య క్రమంలో సీపీఎం నాయకులు హన్మంతు, కురుమయ్య, రాజు, ఆంజనేయులు, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలి

కొల్లాపూర్, మార్చి 6: స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని బీసీ కాల నీలో నివాసం ఉంటున్న పేదల ఇండ్ల స్థలాలకు పట్టాలు మంజూరు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి శివ వర్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని బీసీ కాల నీలో సీపీఎం నాయకులతో కలిసి సమస్యలపై సర్వే చేశారు. ఎన్నికలకు ముందు ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వడంతో పాటు పట్టాలు ఉన్న వారికి స్థలాలు చూయిస్తామన్న కాంగ్రెస్ ఎన్నికల అనంతరం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదలను పట్టిం చకోవడం లేదని విమర్శిం చారు. కాలనీలో విద్యుత్ సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వెంటనే కాల నీలోని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్య క్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి సలీం, జిల్లా కమిటీ సభ్యులు తారాసింగ్, నాయకులు రాజు, నాగలక్ష్మయ్య, రాంబాబు, రాజు పాల్గొన్నారు.

గ్రామ సమస్యలు పరిష్కరించాలి

పెద్దకొత్తపల్లి, మార్చి 6: మండలంలోని కల్వకోలులో ప్రభుత్వ నిర్లక్ష్యంతో సమస్యలు తిష్టవేశాయని వాటిని వెంటనే పరిష్కరిం చాలని సీపీఎం మండల కార్యదర్శి దశరథం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సీపీఎం నాయకులతో కలిసి గ్రామంలో సమస్యలపై సర్వే చేశారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి అధికారులకు అందిస్తామన్నారు. గ్రామంలో డ్రైనేజీ సమస్యతో ప్రజలు విషజ్వరాల భారిన పడుతున్నారని, ఇప్పటికే పదుల సంఖ్యలో టైఫాయిడ్, డెంగ్యూ బారిన పడినట్లు తెలిపారు. మిషన్ భగీరథ నీళ్లు చాలా కాలనీలకు రావడం లేదన్నారు. గ్రామంలోని వివిధ కాలనీలో కంపచెట్లు ఉన్నాయని వాటిని తొలగిం చడంలో కూడా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పెబ్బేటి శంకర్, ఈశ్వర్, సతీశ్, ఎల్లయ్య, రాముడు పాల్గొన్నారు.

కల్వకోలులో ప్రజా సమస్యలపై సర్వే చేస్తున్న నాయకులు

దుకాణ సముదాయాల ఆస్తి పన్ను చెల్లించాలి

పన్ను చెల్లించని దుకాణాలను సీజ్ చేస్తున్న అధికారులు

కల్వకుర్తి రూరల్, మార్చి 6: పట్టణంలో పెండింగ్‌లో ఉన్న వ్యాపార సముదా యాలు, దుకా ణాల ఆస్తి పన్నులను చెల్లించి మున్సిపల్ అధికారులకు సహకరిం చాలని మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్ కోరారు. గురువారం పట్టణంలోని ఆస్తి పన్నులు చెల్లించాలని జేఎల్‌బీ రోడ్డులో కోరుతూ దండోర వేయిం చారు. పన్నులు చెల్లిం చకుండా ఉన్న వ్యాపార దుకాణాలు, ఇతర వాటిని సీజ్ చేశారు. 2019 మున్సిపాలిటీ చట్టం ప్రకారం ప్రతిఏటా ఆస్తి పన్ను చెల్లించాలని సూచిం చారు. పన్ను చెల్లిం చని వారికి తాగునీటి కనెక్షన్ తొల గిం చి చట్టరిత్యా చర్యలు తీసుకుం టామన్నారు. అదేవి ధంగా పట్టణంలో వ్యాపారులు నిర్వహిస్తున్న దుకాణదారులు తప్పకుండా లైసెన్స్ తీసు కోహలన్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి: ఎంపీడీవో

చారకొండ, మార్చి 6: గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీలపై నిర్లక్ష్యం వహించకుండా ప్రత్యేక శ్రద్ధ వహిం చాలని ఎంపీడీవో ఇసా కొహుస్సేన్ అన్నారు. గురువారం మండలంలోని సిరుసనగండ్ల, రామ చంద్రా పురం గ్రామాల్లో నర్సరీ, పంచాయతీ రికార్డులు, ఉపాధిహామీ రికార్డులను ఎంపీవో వెంకటేశ్‌తో కలిసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో మొక్కలు ఎండిపోకుండా మొక్కులకు నీరు పోయాలని, రోడ్డు ఇరువైపులా నాటిన మొక్కల సంర క్షణకు చర్యలు తీసు కోహాలన్నారు. నర్సరీల్లో మొక్కలు వాడిపోకుండా షేర్ నెట్‌లు ఏర్పాటు చేయాలని, కలుపు మొక్కలు తొల గిం చాలని సూచిం చారు. పంచాయతీ రికార్డులతో పాటు ఉపాధిహామీకి సంబంధిం చిన ఏడు రికార్డులు విధిగా నిర్వహిం చాలని పంచాయతీ కార్యదర్శి సురేందర్‌రెడ్డికి చెప్పారు. ఆయన తోపాటు ఏపీవో లక్ష్మయ్య, ఫీల్డ్‌అసిస్టెంట్ నరేశ్‌నాయక్ ఉన్నారు.

నర్సరీలో మొక్కలు పరిశీలిస్తున్న అధికారులు

గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

బిజినేపల్లి, మార్చి 6: మండలంలోని పోలేపల్లి శివారులో కేఎల్ఐ కాల్వలో గురువారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. పోలీసులు తెలి పిన వివరాలిలా.. పోలేపల్లి శివారులో కేఎల్ఐ కాల్వలో సుమారు 58 సంవత్సరాలు ఉన్న మహిళ మృతదేహం ఉన్నట్లు స్థానిక పంటపొలాల్లో పనులు చేస్తున్న వారు గమనించారు. ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృత దేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్‌కు తరలించినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

చేపలవేటకు వెళ్లి వ్యక్తి మృతి

బల్మూరు, మార్చి 6: మండలంలోని గట్టుతుమ్మెన్‌కు చెందిన మల్లయ్య (41) వ్యక్తి బుధవారం గ్రామ సమీపంలో ఉన్న కుంటలో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. గురువారం రైతులుచూసి కుటుంబసభ్యులకు సమాచారం అందజేశారు. గ్రామస్తుల సహాయంతో మృత దేహాన్ని కుంటలో నుంచి బయటకు తీశారు. మృతుడి భార్య లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసున మోదు చేసుకుని మృత దేహాన్ని అచ్చం పేట ప్రభుత్వ దవాఖానకు పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు ఎస్సై రమా దేవి తెలిపారు. మృతుడి కుటుం బాన్ని ప్రభుత్వ పరంగా అన్నివిధాల ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

మరో దూడను చంపిన వన్యమృగం

తిమ్మాజిపేట, మార్చి 6: మండలంలోని చేగుంటలో మరో దూడను అడవి జంతువు చంపింది. గ్రామానికి చెందిన తుంగని బాలయ్యకు చెందిన ఆవు దూడను బుధవారం రాత్రి గుర్తుతెలియని జంతువు చంపితిన్నది. ఈ విషయం గ్రామస్తులు గురువారం జిల్లా అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా, సెక్షన్ అధికారి చింటు గ్రామానికి చేరుకుని పరి శీలిం చారు. అయితే హైనాగా గ్రామస్తులు భావించగా, అది నక్క లేదా, తోడేలుగా అయి ఉంటుందని అధికారి తెలిపారు. గ్రామ సమీపంలోని ఖిల్లాగ ణపురం వద్ద గుట్టలు ఉన్నాయని, అక్కడి నుంచి నీటి కోసం వచ్చి ఉంటాయని ఆయన తెలిపారు. రైతులు జాగ్రత్తగా ఉండాలని, వాటిని త్వరలో పట్టుకుం టామని చెప్పారు.

ఇచ్చిన డబ్బులు తిరిగివ్వడం లేదని మహిళ ఆత్మహత్య

అచ్చంపేట రూరల్, మార్చి6: ఇచ్చిన డబ్బులు తిరి గివ్వడం లేదని మనస్తాపానికి గురై పట్టణంలోని ఎన్‌టీఆర్ స్టేడియం సమీపంలోని చెట్టుకు ఊరి వేసుకున మహిళ ఆత్మహత్మ చేసుకున్న ఘటన గురువారం చోటుచేసుకుంది. ఎస్ఐ రమేశ్ తెలి పిన వివరాలిలా.. ఇంద్రనగర్‌కు చెందిన లక్ష్మి (2 8) పెళ్లైన భర్తకు దూరంగా ఉంటు మహేంద్రనగర్ కాలనీకి చెందిన పర్వ తాలుతో కొంతకాలంగా సహజీవనం చేస్తు డైలి ఫైనాన్స్ చేస్తు జీవిస్తుంది. పర్వ తాలు అతడి ఆర్థిక విష యాల్లో తలదూర్చి భారీగా అప్పుతోపాటు బంగారం తీసుకుని తీవ్ర ఇబ్బందులకు గురుచేసి అప్పు తిరిగి ఇవ్వకుండా మనస్తాపానికి గురై చెట్టుకు ఊరేసుకుని చని పోయినట్లు తెలిపారు. మృతురాలు లక్ష్మి తండ్రి నిరంజన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసున మోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేశ్ తెలిపారు.

దగ్ధమైన గడ్డివాము పరిశీలన

వనపర్తి టౌన్, మార్చి 6 : జిల్లా కేంద్రంలోని 5వ వార్డు వస్యతం డాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త జర పు తిరుపతినాయక్‌కు సంబం ధించిన గడ్డివా ములు, కందిపొట్టు అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలి పోయాలు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు గురువారం వస్యతండాకు వెళ్లి దగ్ధమైన గడ్డివాము, కంది పొట్టును పరి శీలించారు. అనంతరం బాధితుడు, కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద గిరిజన రైతు అయిన తిరుప తాయ కు దాదాపు రూ.80వేల నష్టం జరిగిందని, ప్రభుత్వం విచారణ చేసి బాధితున్ని ఆదు కోహాలని కోరారు. తక్షణ సాయంగా మాజీ కౌన్సిలర్లు శ్రీనివాసులు, శాంతి రమేశ్‌నాయక్ బాధితునికి రూ.5వేలు అందజేశారు.

ఆర్థిక సహాయం అందజేత

ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

పెద్దకొత్తపల్లి, మార్చి 6: మండలంలోని సాతా పుల్‌లో బాధిత కుటుం బానికి గౌడ సంఘం నాయకులు గురువారం ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల వెంకటయ్య గౌడ్ అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో మండల గౌడ సంఘం నాయకులు ఉదయ్ గౌడ్, భరత్ గౌడ్, మల్లేశ్ గౌడ్, చంద్ర శేఖర్ గౌడ్ బాధిత కుటుం బానికి పరామర్శించి రూ. 10వేలు ఆర్థిక సాయం అంద జేశారు.

ఉచిత వైద్య శిబిరం

ఉచిత వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

పెద్దకొత్తపల్లి, మార్చి 6: మండలంలో గురువారం వైడీఆర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా హెచ్ఐవీ రక్త పరీక్షలు చేశారు. అలాగే బీపీ, షుగర్ ఉన్నవారికి కూడా రక్త పరీక్షలు చేశారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులు సూచిం చారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో నాగరాజు, రాధిక, సురేంద్ర గౌడ్, రామకృష్ణ, శివ పాల్గొన్నారు.

విద్యార్థినులకు వైద్య పరీక్షలు

వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యాధికారిణి

ఉప్పునుంతల, మార్చి 6: మండలంలోని వెల్టూర్ జ్యోతిరావు పూలే పాఠశాల విద్యార్థినులకు గురువారం స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యపరీక్షలు చేసి మందులు అందజేసినట్లు వైద్యాధికారిణి స్వప్న తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వేసవికాలం దృష్ట్యా ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో పలు జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. ఆహారం తీసుకునేముందు చేతులను శుభ్రపరుచు కునే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది శుభాకర్, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్ట్ పనులు ఆపాలని డీటీకి వినతి

డీటీకి వినతి పత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

బల్మూరు, మార్చి 6: బల్మూరు శివారులోని నిర్మిస్తున్న ఉమమహేశ్వర ప్రాజెక్ట్ పనులను వెంటనే ఆపాలని సీపీఎం నాయకులు శంకర్‌నాయక్ అన్నారు. గురువారం మండలంలోని తాసీల్దార్ కార్యాలయంలో డీటీ కేశవ్‌కు వినతి పత్రం అందజేశారు. అదేవి ధంగా కొండనాగులలో లబ్ధిదారుల ఇండ్లు, గుడిసెల వద్దకు వెళ్లి ఇంటింటి సర్వే చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఆంజి, భాస్కర్, మహేందర్, లక్ష్మయ్య, వెంకటయ్య, శ్రీను, కృష్ణయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంటికి కన్నం

గద్వాల అర్బన్, మార్చి 6 : తాళం వేసిన ఇంటికి గుర్తు తెలియని దుండగులు కళ్లెం వేసిన ఘటన జిల్లా కేంద్రంలో చోటు చేసుకున్నది. జిల్లా కేంద్రంలోని రాజావీధి కాల నీలో బంగారు వ్యాపారి సంజీవ్ కు మార్ శుక్రవారం తన కుటుంబ సభ్యులతో కలిసి ఓ ఫంక్షన్ వెళ్లారు. ఇంట్లో ఎవరులేని సమయం చూసిన గుర్తు తెలియని దుండగులు పట్టపగలే ఇంటి తాళంను పగల కొట్టి ఇంట్లోకి చొరబడి 7 తులాల బంగా రం, 5కేజీల వెండి, రూ.1.30లక్షల నగదును అప హరిం చుపో యా రు. అనంతరం సంజీవ్ సాయంత్రం ఇంటికి వచ్చి చూసేసరికి తాళం పగల కొట్టి ఉండడంతో వెంటనే గద్వాల టౌన్ పోలీస్‌లను అశ్రయించి ఫిర్యాదు చేయడంతో ఎస్సై కళ్యాణ్‌కుమార్ కేసునమోదు ఘటన స్థలం కు చేరు కొని దొంగతనంపై ఆరా తీశారు.

హోరాహోరీగా వృషభరాజముల పోటీలు

రాజోళి, మార్చి 6 : మండల కేంద్రంలో అంతరాష్ట్ర సీనియర్ విభాగం వృషభరాజ ములు పోటీలు గురువారం హోరా హోరీగా సాగాయి. పోటీలను మాజీ ఉప సర్పంచ్ దస్త గిరి ప్రారంభిం చారు. ఈ పోటీల్లో 10 జతల వృషభరాజములు పాల్గొనగా అందులో పల్కందొడ్డికి చెందిన ఖాజా ఎద్దులు 2,593 అడుగులు లాగి మొదటి స్థానంలో నిలవగా పీఆర్‌పల్లికి చెందిన నాగయ్య ఎద్దుల జత రెండో స్థానంలో ని